# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 369 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.15.05.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు బండి సంజయ్‌ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఫోన్ చేసి పుష్కరాలకు కాళేశ్వరం రావాలని ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు.

## వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్రమంత్రి డాక్టర్ సీతక్క





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ మే 14**

అమ్మవార్లకు ఎత్తుబంగారం , తల్లులకు చీరె సారే , సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. బుధవారము రోజున తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ఈ సందర్భంగా ఆలయ అధికారులు , సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు , అనంతరం అమ్మవార్లకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల దేవేందర్ తో , కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలసి ఎత్తుబంగారం , తల్లులకు చీరె సారే , పసుపు కుంకుమ కొబ్బరి కాయలు సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

ఇర్సవడ్ల వెంకన్న , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు , మండల నాయకులు , యువజన నాయకులు మహిళా నాయకురాలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాకిస్థాన్‌కు మరో షాక్!

### బలూచిస్తాన్‌లో హిందూ మహిళకు కీలక పదవి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

పాకిస్థాన్‌కు చెందిన 25 ఏళ్ల హిందూ మహిళ కషిష్ చౌదరి ప్రావిన్స్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా నియమితులైన కషిష్ చౌదరి అల్లకల్లోలమైన ప్రావిన్స్‌లో ఇంత పెద్ద బాధ్యతను స్వీకరించిన పాకిస్థానీ హిందువుల మైనారిటీ కమ్యూనిటీకి చెందిన తొలి మహిళగా రికార్డు

## ఆపరేషన్ సింధూర్'లో భాగంగా కరాచీ పోర్టును చుట్టుముట్టిన భారత నౌకాదళం

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

పాకిస్థాన్‌లోని కరాచీ పోర్టు దిగ్బంధంలి మోహరించిన ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ , జలాంతర్గాముల విశ్వసనీయ వర్గాల ద్వారా వెలుగులోకి కీలక సమాచారం 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్ ప్రధాన నౌకాశ్రయమైన కరాచీ పోర్టును భారత నావికాదళం దిగ్బంధించినట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో పాలుపంచుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పరిణామం జరిగినట్టు భావిస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. భారత నౌకాదళం అత్యంత పకడ్బందీగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించింది. దేశీయంగా తయారైన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. దీనితో పాటు శత్రు లక్ష్యాలను ఛేదించడంలో అపారమైన సామర్థ్యం కలిగిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులతో సన్నద్ధమైన పలు యుద్ధనౌకలు, సముద్ర గర్భంలో నిశ్శబ్దంగా కదులుతూ శత్రువులకు సవాలు విసిరే జలాంతర్గాములు కూడా ఈ దిగ్బంధంలో పాల్గొన్నాయి. ఈ నౌకాదళ విభాగాలన్నీ కలిసి సమన్వయంతో కరాచీ పోర్టుకు వెళ్లే అన్ని సముద్ర మార్గాలను మూసివేసి, నౌకల రాకపోకలను పూర్తిగా స్తంభింపజేశాయని సమాచారం. 'ఆపరేషన్ సింధూర్' వెనుక ఉన్న నిర్దిష్ట లక్ష్యాలు, ఇది ఎప్పుడు జరిగిందన్న కచ్చితమైన




కాలపరిమితి వంటి వివరాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు, రక్షణ పరంగా కీలకమైన కరాచీ నౌకాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, ఆ దేశంపై వ్యూహాత్మక ఒత్తిడిని పెంచడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమై ఉండొచ్చని రక్షణ రంగ నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత నౌకాదళం తనకున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సముద్ర జలాలపై ఆధిపత్యాన్ని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామనే సంకేతాన్ని పంపినట్లయింది. అయితే, ఈ వార్తకు సంబంధించి భారత ప్రభుత్వం లేదా నౌకాదళం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## నేడు చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం



**అమరావతి నివాస్ న్యూస్ మే 14**

పహల్గామ్ అమరులకు నివాళులర్పించనున్న టీడీపీ పొలిట్ బ్యూరో. మహానాడు నిర్వహణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చ.. 11 నెలల కూటమి పాలన, సంక్షేమ పథకాలపై చర్చించనున్న పొలిట్ బ్యూరో. అమరావతి రీస్టార్ట్ పై చర్చించనున్న టీడీపీ పొలిట్ బ్యూరో. పొలిటి బ్యూరో సమావేశానికి ముందు పార్టీ సీనియర్ నేతలతో నారా లోకేశ్ భేటీ..

## మీరు రాత్రి పూట నిద్రపోతారా..? సౌదీ యువరాజుకు ట్రంప్ వింత ప్రశ్న

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

ప్రస్తుతం సౌదీ అరేబియాలో పర్యటిస్తున్న అమెరికా అధ్యక్షుడు నిన్న మంగళవారం రియాద్ చేరుకున్న ట్రంప్ సౌదీని ఎంతో గొప్పగా చేశారంటూ యువరాజుపై ప్రశంసలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం రియాద్ చేరుకున్న ట్రంప్.ఈ నగరాన్ని ప్రపంచ ప్రధాన వ్యాపార కేంద్రంగా మార్చినందుకు సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా సౌదీ యువరాజుకు ట్రంప్ ఓ వింత ప్రశ్న వేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. మహమ్మద్ మీరు రాత్రి పూట నిద్రపోతారా..? మీరు ఎలా నిద్రపోతారు? సౌదీని ఎంతో గొప్పగా చేశారు. మాలో ఒకరిలా ఉంటూనే.. ఇంతలా ఎలా అభివృద్ధి చేశారు. సౌదీ అరేబియా అభివృద్ధిపై విమర్శకులకు ఎన్నో అనుమానాలు ఉండేవి. వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ అభివృద్ధి చేసి చూపించారు. తన దేశాన్ని




శక్తివంతమైన వ్యాపార కేంద్రంగా నిర్మించారు. నాకు మీరంటే ఎంతో అభిమానం" అంటూ ట్రంప్ సౌదీ ప్రిన్స్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఇక, ఇదే సమావేశంలో సిరియాపై ఉన్న ఆంక్షలను తొలగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తుర్కియే అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

## BSF జవాన్ పీకే సాహుని విడిచిపెట్టిన పాకిస్తాన్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

గత నెల 23న పొరపాటున పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి రేంజర్లకు దొరికిన పీకే సాహు పెహల్గామ్ దాడి జరిగిన మరుసటి రోజే ఘటలి అప్పటి నుంచి పాకిస్తాన్ ఆర్మీ బంధీలో పీకె సాహు 20 రోజుల తర్వాత జవాన్‌ను వదిలేసిన పాకిస్తాన్

## యుపిలో సెమీకండక్టర్ యూనిట్


న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి ఉత్తరప్రదేశ్‌లోని జెవార్‌లో రూ.3,706 కోట్లతో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ హెచ్‌సిఎల్ – ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్ ప్లాంట్ మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్, ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారుచేస్తుందని అన్నారు. ఇప్పటికే ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణంలో అధునాతన దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్

**న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

రాష్ట్రపతి భవన్ లో బుధవారం ఉదయం సుప్రీం కోర్టు 52వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమా ణం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ గవాయ్‌తో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్ర మానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు,గవర్నర్లు తదితరులు హాజరయ్యా రు.

జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డులకెక్కారు. జస్టిస్ గవాయ్ 1960 నవంబర్ 24వ తేదీన మహారాష్ట్రలోని అమరా వతిలో జన్మించారు. 1985 లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదుల తో కలిసి పనిచేశారు. అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు.ఆయన మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు,



కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా కూడా పనిచేశారు.

## నూతన విద్యా సంవత్సరంలో పైరవీల ద్వారా జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ బదిలీలు రద్దు చేయాలి : టి ఎస్ యు టి ఎఫ్ డిమాండ్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు రాబోయే విద్యా సంవత్సరంములో 2025-26 పైరవీల ద్వారా జరిగిన డిప్యూటేషన్లను రద్దు చేయలని కోరుతూ, అవసరమైన పక్షంలో రేష్నలైజేషన్ నిబంధనల ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని , అదే మండలంలో లేదా వారి పని చేసే మండలానికి పక్క మండలంలో కానీ వర్క్ అడ్జస్ట్ చేయాలి, అంతేకానీ పైరవీల ద్వారా వారి నివాస స్థలానికి దగ్గర ప్రాంతానికి డిప్యూటేషన్ చేయరాదని, కోరుతూ, వర్క్ అడ్జస్ట్మెంట్లు పిల్లల సంఖ్య కనుగుణంగా మాత్రమే ఉండాలని, కోరుతూ వినతి పత్రం అందిస్తున్న టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఎస్కే.పాష,అశ్వాపురం మండల ఉపాధ్యక్షులు మంగీలాల్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి : జిల్లా సంక్షేమ అధికారి లెనినా



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

గృహిణిగా,ఉద్యోగినులు గా మహిళల సేవలు వెలకట్టలేనివని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా అన్నారు.బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల పదవీ విరమణ చేసిన సీడీపీఓ కనకదుర్గ, హెడ్ మాస్టర్ మేకల జ్యోతి రాణి,రేగళ్ల అంగన్వాడీ టీచర్ రమాదేవి లకు ఐసిడిఎస్ లక్ష్మీదేవిపల్లి సెక్టార్ -1 ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిడబ్ల్యూ ఓ స్వర్ణ లత లెనినా. మాట్లాడుతూ... పదవీ విరమణ చేసిసన్మానం పొందిన ముగ్గురు మహిళా ఉద్యోగుల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తాయి అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త కరెంట్ మీటర్లు, వైరింగ్,లైట్లు,ఫ్యాన్ల తో కూడిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు.పాల్వంచ సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న గౌరవ అతిథిగా పాల్గొన్నారు.సూపర్ వైజర్ కె.రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ వందన సమర్పణ చేశారు. అంగన్వాడీ టీచర్ లు, ఆయాలు, సిబ్బంది, సన్మాన గ్రహీతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ మండల కేంద్రంలో.నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు పోలీసులు పథకం ప్రకారం కృష్ణ బ్రిడ్జి పక్కన బుధవారం మధ్యాహ్నం పేకాట ఆడుతున్నరని విశ్వాసనీయ సమాచారం మేరకు ఎస్సై నవీద్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు ఈ దాడిలో పేకాట ఆడిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి పేకాట ము క్కలతో పాటు రూపాయిలు 29 వేల 420 నాగదును స్వాధీనం చేసుకున్నారు కేసు నమోదు చేశారు.

## లెర్సన్అండ్ టో బ్రో సంస్థకు ఏపీ అసెంబ్లీ భవన నిర్మాణ కాంట్రాక్ట్




**అమరావతి నివాస్ న్యూస్ మే 14**

L&T సంస్థకు ఏపీ అసెంబ్లీ భవన నిర్మాణ కాంట్రాక్ట్ అసెంబ్లీలో బేస్మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 3 అప్పర్ ఫ్లోర్లు నిర్మాణం 18 నెలల్లో పూర్తికానున్న ఏపీ అసెంబ్లీ భవన నిర్మాణం.

## మెడికల్ కాలేజీని సందర్శించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీని .బుధవారం కలెక్టర్ సిక్త పట్నాయక్ సందర్శించారు కళాశాల ఆవరణలో రూపాయలు 26 కోట్ల వయంతో నిర్మించే నర్సింగ్ కళాశాల స్థలాన్ని 24 కోట్ల. తో నిర్మించే మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు నిర్మాణాలు తర్వాగ ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు మున్సిపల్ రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్యే శరణ్యం అధికారుల నిర్లక్ష్యంపై కౌసల్య ఆవేదన



**ఖమ్మం, నివాస్ న్యూస్ మే 14**

మే 10 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ గ్రామానికి చెందిన అలవాల కౌసల్య అనే మహిళ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తనకు జరిగిన అన్యాయాన్ని వెల్లడించారు తన ఇంటి స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయం పంచాయతీ, రెవిన్యూ, పోలీస్ అధికారులకు తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని కౌసల్య ఆరోపించారు. అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆక్రమణదారులు వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన సమయంలో ఆమెపై దాడులకు యత్నించారని కౌసల్య వాపోయారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఆక్రమణదారులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోకపోతే, తనకు ఆత్మహత్యే శరణ్యమవుతుందని కౌసల్య ఆవేదన వ్యక్తం చేశారు.

## కర్నల్ సోఫియా ఖురేషీపై మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మ మే 14**

పాకిస్థాన్తో దాడులకు సంబంధించి వివరాలు చెప్తున్న సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఉగ్రవాదులు భారత మహిళలను వితంతువులుగా మార్చారని, అటువంటి వారి మతానికి చెందిన మహిళను మోదీ పాక్కు పంపించి బుద్ధి చెప్పారని ఆయన పేర్కొనడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీనిపై స్పందించిన బీజేపీ మంత్రికి చీవాట్లు పెట్టగా... సోషల్ మీడియాలో నెటిజన్లు ఆయనను పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.


## కామారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్లో సిబిఐ సోదాలు



**కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మే 14**

బిచ్కుంద పోలీసు స్టేషన్లో ఏసిబి సోదాలు ఉదయం 11 గంటల నుండి కొన సాగుతున్న తనిఖీలు

## మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మకం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. గత ప్రభుత్వంలో వందకుపైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్లు... మఖ్తల్ కు మాత్రం శూన్యహస్తం స్థానిక ఎమ్మెల్యే రాకతో ఏడాదిన్నరకే మఖ్తల్ లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి ఎమ్మెల్యే శ్రీహరి మానస పుత్రికల్లో డయాలసిస్ సెంటర్ ఒకటి మక్తల్ నియోజవర్గ వాసులకు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న డయాలసిస్ సెంటర్ పూర్తిస్థాయి సౌకర్యాలతో అన్ని హంగులతో అందుబాటులోకి వచ్చిందని, ఇకమీదట మక్తల్ నియోజకవర్గం ప్రజలు డయాలసిస్ సేవల కోసం నారాయణపేట లేదా మహబూబ్నగర్ కు వెళ్లాల్సిన అవసరం లేదని పూర్తిగా మక్తల్ ప్రభుత్వాసుపత్రి పరిధిలోని డయాలసిస్ సెంటర్ లో సేవలను ఉచితంగా అందుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం డయాలసిస్ సెంటర్లో అయిదు పడకల సామర్థ్యంతో పేషెంట్లకు డయాలసిస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గత జనవరిలో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ను దాదాపు కోటి నలభై లక్షల రూపాయలతో ప్రారంభించుకున్నామని, అయితే కొన్ని సౌకర్యాలు అందుబాటులో లేక కాస్త ఆలస్యమైందని, ప్రస్తుతం అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తిస్థాయిలో డయాలసిస్ సెంటర్ సేవలను ప్రారంభించుకున్నామని తెలిపారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేశాయని, గత 10ఏళ్లుగా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలని ఎందుకు గత పాలకులకు ఆలోచన రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో మొత్తం 119 నియోజవర్గాలుంటే 100కు పైగానే నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు అందుబాటులోకి రాగా మక్తల్ నియోజవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్ ను గత పాలకులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సరిహద్దు గ్రామాల్లో ఉన్న ప్రజలు గతంలో నారాయణపేట లేదా మహబూబ్నగర్ కు వెళ్లాలంటే వందకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి వ్యయా ప్రయాసలకోర్చి డయాలసిస్ సేవల కోసం చాలా ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇక మీదట మక్తల్ లోనే డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభంతో.. ప్రజల ఇబ్బందులు తొలగించామన్నారు. డయాలసిస్ సెంటర్ నిర్వహణ కోసం దాదాపు నెలకు 5 నుంచి 6 లక్షల వరకు వ్యయం అవుతుందని.. ఏడాదికి కనీసం 60 లక్షల రూపాయలు డయాలసిస్ సెంటర్ నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మఖ్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించుకున్నామని .. అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్య ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, నేతలు చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలంబిన్ ఉమర్, నేతలు వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు, నాగేష్, కావాలి రాజేందర్, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, వాకిటి నాగరాజు, బోయ నరసింహ, సురేష్ ,నాగేందర్ , అబ్దుల్ రెహమాన్ , మెకానిక్ రాము ,రహీం పటేల్, రాఘవరెడ్డి, శంషాద్దీన్ భూత్పూర్ చెన్నయ్య గౌడ్ , పొర్ల నరసింహ, మిస్కిన్ నాగరాజ్, మహమ్మద్ నయుం, గద్వాల రవి ,మొగులప్ప , కృష్ణమూర్తి , అక్కల రాకేష్ ,గార్లపల్లి అశోక్ గౌడ్ ,హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వినుత , మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ , సివిల్ ఆస్పత్రి జూనియర్ అసిస్టెంట్ యాదగిరి ,డయాలసిస్ సెంటర్ ఆపరేటర్స్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## " సిబిఎస్ఇ పదవతరగతి ఫలితాలలో విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం"

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం: శిల్పా నగర్ లోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. తెలుగు సబ్జెక్ట లో భవ్య 100/100, గీతిక -99/100,, లలిత:96/100,, హర్ష:96, అక్షయ:95/100, హిందీలో ప్రజ్ఞ శ్రీ 97/100, ఇంగ్లీషులో అనన్య, గీతిక, ప్రజ్ఞ, భవ్య వరుసగా 97/100, గణితం : అనన్య :95/100, వేద శ్రీ :92/100 ,సైన్స్ : అనన్య, గీతికా, లలిత :94/100, సోషల్ : గీతికా :94/100, ప్రజ్ఞ :93/100,భవ్య 92/100 సాధించగా అన్ని సబ్జెక్టు ల లో టాపర్ గా నిలిచిన విద్యార్థులు జితేష్:98.6% తెలంగాణ రాష్ట్రంలో సెకండ్ టాపర్ గా నిలిచాడు. గీతికా :94% , అనన్య:93% , లలిత: 92% శ్రీనివాస్ 91% భవ్య:90% వేద శ్రీ:90% సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ రాణి రుద్రమదేవి, మరియు నాగారం (ఈ సి ఐ ఎల్). ప్రిన్సిపాల్ కాసుల సరితా రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమం లో వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్స్, మరియు కో ఆర్డినేటర్స్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాదావత్ సరిత బాలాజీ నాయక్ పిల్లలను ఆశీర్వదించిన మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ముఖ్య నాయకులు



హనుమకొండ జిల్లా మే 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా ఈ రోజు బాదావత్ సరిత బాలాజీ నాయక్ పంచ కట్టుట మరియు నూతన వస్త పలపుష్పలంకరణ కార్యక్రమంలో పిల్లలను ఆశీర్వదించిన మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ మరియు రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ లావుడియా పల్లవి రాజు నాయక్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ నునావత్ జవహర్ లాల్ నాయక్ బిజెపి సీనియర్ నాయకుడు నాను నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు అజ్మీర వెంకట్ నాయక్ మరియు మహిళ నాయకురాలు రమాదేవి నరేష్ నాయక్ భాస్కర్ రవీందర్ నాయక్ హుస్సేన్ నాయక్ సాంబయ్య నాయక్ వివిధ సంఘాల నాయకులు విలేకరులు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు బంధుమిత్రులు మొదలైన వారు పాల్గొని బాదావత్ సరిత బాలాజీ నాయక్ పిల్లలను ఆశీర్వదించడం జరిగింది

## వరల్డ్ వైస్ కన్జూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ అద్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

### నేషనల్ వైస్ చైర్మన్ కే ఉషారాణి, నేషనల్ చైర్మన్ పి ఆర్ ఓ నాగు బండి రమేష్ పిలుపుమేరకు... పాలవాగులో ఆదివాసీలకు క్రీడా సామాగ్రి పంపిణీ .

**నివాస్ న్యూస్ చుంచుపల్లి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని కొత్తగూడెం నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదివాసి పాలవాగు గ్రామంలో వరల్డ్ వైస్ కన్జూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ అద్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నేషనల్ వైస్ చైర్మన్ కే ఉషారాణి మరియు నేషనల్ చైర్మన్ నాగు బండి రమేష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని, సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ అన్నారు.స్వయంగా గ్రామాన్ని సందర్శించి ఆదివాసీ పిల్లలకు వేసవి సెలవుల్లో వినోదానికి అవసరమైన క్రీడా సామాగ్రిని స్థానిక పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను తెలుసుకొని, రోడ్డు,తాగునీరు, ఆసుపత్రి వంటి మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. పాము కాటుకు ఆసుపత్రి లేక ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని గుర్తించి,ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అభినందించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా సమాన హక్కులు, సదుపాయాలు ఉండేటట్లు చూడాలని నిర్వాహకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ కోచ్ హిమాం,సందేబోయిన సంపత్ కుమార్,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# లక్డీకపూల్‌లో కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కాంస్య విగ్రహం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

మాజీ ముఖ్యమంత్రి, దివంగత కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జీహెచ్ఎంసీ లక్డీకపూల్‌లో మెట్రో స్టేషన్ సమీపంలోని చౌరస్తాలో తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం బిడ్‌లు ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ ప్రకటన జూలై 4న రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలని భావిస్తున్న జీహెచ్ఎంసీ.

# ఆరబోసిన సుమారు 200 ఎకరాల మేర కొట్టుకుపోయిన వరి ధాన్యం



**ములుగు నివాస్ న్యూస్ మే 14**

ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం గోగుపెల్లి గ్రామం వద్ద రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షం.. ఒక్కసారిగా జీడీ వాగు పొంగడంతో ఆరబోసిన ధాన్యం సుమారు 200 ఎకరాల మేరా కొట్టుకుపోయిన వరి ధాన్యం.. కళ్ళ ముందే కొట్టుకుపోతుంటే కాపాడుకోలేని స్థితిలో వరి రైతులు.. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం..

# సీబీఐ కోర్టులో గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 14**

హైదరాబాద్ లోని సి.బి.ఐ కోర్టులో కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి ఓ పిటిషన్ దాఖలు చేశారు. చంచల్గూడ జైల్లో తనకు A క్లాస్ సౌకర్యాలు కల్పించాలని పిటిషన్లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి నాంపల్లి సీబీఐ కోర్టు ఏడేళ్లు జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన శాసనసభ సభ్యత్వం రద్దైంది. కర్ణాటక గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు గాలి.

# బీజేపీలో కులమతాలకు తావులేదు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 14**

సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ బీజేపీ నినాదం. ఇది బీజేపీ మూల సిద్ధాంతం. జకియా ఖానమ్ బీజేపీలో చేరడం సంతోషం. మైనార్టీలకు బీజేపీలో మంచిస్థానం ఉంటుంది : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వర

# నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్న అందాల భామలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన అందాల భామలు, నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. సుందరీమణుల రాక సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు పూర్తి చేసారు.

వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికే ఏర్పాట్లు చేసారు అధికారులు. ఇందుకోసం హైదరాబాద్ నుంచి రెండు బృందాలుగా ప్రత్యేక బస్సుల్లో వరంగల్ జిల్లాకు మిస్ వరల్డ్ కంటెస్టెంట్ క్యాండిడేట్స్ చేరుకోనున్నారు.

ప్రపంచంలోని 109 దేశాలకు చెందిన సుందరీమణులు గ్రేటర్ వరంగల్ నగరానికి, 32 దేశాల వారు రామప్ప ఆలయానికి రానున్నారు. ఒక బృందం హనుమకొండ లోని హరిత కాకతీయకు సాయంత్రం 4.35 గంటలకు చేరుకుంటుంది.

మరో బృందం రామప్పకు చేరుకోనుంది. ఒక బృందం వేయిస్తంభాల ఆలయం, వరంగల్ కోట సందర్శన ఉండనుంది. రెండో టీమ్ రామప్పలో సందడి చేయనున్నారు. సాయంత్రం 4 గంటలకు రామప్పకు చేరుకుంటారు. 4:40 గంటలకు రామప్ప సరస్సు అందాల వద్ద ఫొటో సెషన్‌లో పాల్గొంటారు.

ఆ తర్వాత 4:55 గంటలకు రామప్ప ఆలయానికి చేరుకుంటారు. 5 గంటలకు రామప్ప ఎంట్రెన్స్ గేట్ వద్ద కొమ్ముకోయ నృత్యంతో కళాకారులు వారికి స్వాగ తం పలుకుతారు. 5:10 నుంచి 6 గంటల వరకు సంప్రదాయ దుస్తుల్లో రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని శిల్పకళాసంపదను తిలకిస్తారు.

6.10 గంటల నుంచి రాత్రి 7.00 గంటల వరకు రామప్ప గార్డెన్‌లో అలేఖ్య శాస్త్రీయ నృత్యం, పేరిణి ప్రదర్శన వీక్షించిన అనం తరం ప్రముఖులు అతిథులను సన్మానిస్తారు. రాత్రి 7.20 గంటలకు ఇంటర్‌ప్రిటిషన్ సెంటర్‌కు చేరుకుంటారు. 7.30 గంట లకు డిన్నర్ చేసి 8:15 గం టలకు తిరిగి హైదరాబాద్ కు ప్రయాణమవుతారు.

ఇక వీరి పర్యటనలో అడుగ డుగునా సీసీ కెమెరాల నిఘా.. 3వేల మందికి పైగా పోలీసులు కాపలా ఉండ నున్నారు. అందాల భామల రాక నేపథ్యంలో మూడం చెల భద్రత కల్పిస్తున్నారు పోలీసు అధికారులు. సీనియర్ అధికారుల పర్యవేక్షణ మధ్య ప్రపంచ సుదరీమణుల పర్యటన కొనసాగనుంది.

# కొత్త హెలికాప్టర్ కొనుగోలుకు సిద్ధమైన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

VIP – Constitution of Expert Committee to study the functionality of the present helicopter and also recommend the Models for replacement of the helicopter for usage of the Hon'ble Chief Minister and other VIPs - Orders – Issued.

GENERAL ADMINISTRATION (PROTOCOL.A) DEPARTMENT

G.O.RT.No. 914 — Dated: 13-05-2025

Read the following:

1. From the Addl. Director General of Police, Intelligence, Vijayawada Lr. No.ID No.22/SSG1/2025, Dt.22.04.2025
2. From the Managing Director, AP Aviation Corporation, Vijayawada Lr. No. APACL/Ops/COO/15-25, Dt.07.05.2025.

****

**ORDER:**

In the circumstances reported by the Addl. Director General of Police, (Intelligence) and the Managing Director, AP Aviation Corporation, in the letters 1st and 2nd read above respectively, Government, after careful examination, hereby constitute an Expert Committee with the following officers, to study the functionality of the present helicopter and also recommend the Models for replacement of the helicopter for usage of the Hon'ble Chief Minister and other VIPs:

| S. NO. | Designation | |
|---|---|---|
| 1. | Principal Secretary to Govt, (Poll), General Administration Department, | Chairman |
| 2. | Secretary to Govt, Finance, (In-charge for GAD in Finance Department) | Member |
| 3. | Additional Director General of Police (Intelligence) Or his representative responsible for HCM security | Member |
| 4. | Representative from local DGCA Office (From DAW, Hyderabad office) | Member |
| 5. | Managing Director, APACL | Member Convenor |

2. The Committee shall submit its report to Government within two months.

3. The Additional Director General of Police, (Intelligence), and the Managing Director, AP Aviation Corporation, Vijayawada shall take further action accordingly, in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K. VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Committee Members through the Managing Director, AP Aviation Corporation Ltd., Vijayawada.
The Additional Director General of Police, (Intelligence), Vijayawada
The Managing Director, AP Aviation Corporation Ltd., Vijayawada
**Copy to:**
The Director General of Police, AP, Mangalagiri
PS to Prl. Secretary to HCM,
PS to Chief Secretary to Government
The PS to Prl. Secy to Government (Poll)

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 14**

కొత్త హెలికాప్టర్ మోడల్ ఎంపిక కోసం కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు....

# మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ రాక సందర్భంగా చిరు వ్యాపారుల బతుకులు విచ్ఛిన్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు, చిరు వ్యాపారులు ధర్నా



**వరంగల్, నివాస్ న్యూస్ మే 14**

ఎంజీఎం కూడలిలో ధర్నా, భారీగా ట్రాఫిక్ జామ్ బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట గ్రేటర్ వరంగల్ లో హైటెన్షన్

# వైకల్యంశరీరానికి మాత్రమే, మనస్సుకుకాదు

## దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే రెట్రో ఫి టెడ్ మోటార్ వాహనాలు పంపిణీ చేసిన తెలంగాణరాష్ట్ర మంత్రి దనసరి సీతక్క.





**ములుగు నివాస్ న్యూస్ మే 14**

వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అంది0చే0దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుమార్తె పేరిట ఫేక్ అకౌంట్. మోదీ, యోగి మార్ఫింగ్ చిత్రాలు అఖిలేశ్ యాదవ్ ఫైర్




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

అఖిలేశ్ యాదవ్ కుమార్తె పేరుతో నకిలీ 'ఎక్స్' ఖాతా

ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి మార్ఫింగ్ ఫొటోల షేరింగ్‌దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలేశ్ డిమాండ్ ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోప యూపీ సైబర్ భద్రతా విభాగంపై అఖిలేశ్ విమర్శనాస్త్రాలు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ తన కుమార్తె పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ 'ఎక్స్' ఖాతా తెరిచి, దాని ద్వారా అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఖాతా నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లకు సంబంధించిన మార్ఫింగ్ చేసిన చిత్రాలను షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వివాదాస్పద పోస్టుకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను జతచేస్తూ, దీనిని తక్షణమే ఎఫ్ఐఆర్‌గా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలేశ్ యాదవ్ కోరారు. లక్నోలో ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన వెలుగులోకి వచ్చి 24 గంటలు గడిచినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడ

# భర్త అక్రమ సంబంధం భార్య పట్ల క్రూరత్వం కిందికి రాదు ఢిల్లీ హైకోర్టు

## భార్య ఆత్మహత్య కేసులో భర్తకు బెయిల్..హైకోర్టు కీలక వ్యాఖ్యలు వేధింపులు నిరూపిస్తేనే వివాహేతర సంబంధం నేరం అని స్పష్టం అది ఎప్పుడు నేరమో వివరించిన న్యాయస్థానం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14 భర్తకు వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది భార్య పట్ల క్రూరత్వంగానీ, ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాబోదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మృతురాలిని ఉద్దేశపూర్వకంగా వేధించినట్లు లేదా హింసించినట్లు నిరూపించనంత వరకు దీనిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది. వివాహం జరిగిన ఐదేళ్ల లోపే, 2024 మార్చి 18న అత్తవారింట్లో అనుమానాస్పద రీతిలో మరణించిన భార్య కేసులో, ఐపీసీ సెక్షన్లు 498A (క్రూరత్వం), 304-B (వరకట్న మరణం), 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడైన భర్తకు ఈ సందర్భంగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేసులో నిందితుడైన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఇందుకు మద్దతుగా కొన్ని వీడియోలు, చాట్ రికార్డులను కూడా కోర్టు ముందుంచారు. అయితే, జస్టిస్ సంజీవ్ నరులా ధర్మాసనం ఈ వాదనలను పరిశీలించింది. "ఒకవేళ అలాంటి సంబంధం ఉందనుకున్నప్పటికీ, ఆ సంబంధాన్ని మృతురాలిని వేధించేలా లేదా హింసించేలా కొనసాగించినట్లు రుజువు చేస్తే తప్ప, కేవలం వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది ఐపీసీ సెక్షన్ 498A కింద క్రూరత్వంగానీ, సెక్షన్ 306 కింద ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాదని చట్టం స్పష్టం చేస్తోంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, వివాహేతర సంబంధం అనేది ఐపీసీ సెక్షన్ 304-B (వరకట్న మరణం) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి తగిన ఆధారం కాదని కోర్టు అభిప్రాయపడింది. వేధింపులు లేదా క్రూరత్వం అనేవి వరకట్న డిమాండ్లతో ముడిపడి ఉండాలని, లేదా మరణానికి కొంతకాలం ముందు జరిగిన నిరంతర మానసిక హింస అయి ఉండాలని స్పష్టం చేసింది. నిందితుడు మార్చి 2024 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడని, దర్యాప్తు పూర్తయి చార్జిషీట్ కూడా దాఖలు చేసినందున, ఇకపై అతడిని నిర్బంధంలో ఉంచడం వల్ల ప్రయోజనం లేదని కోర్టు పేర్కొంది. విచారణ కూడా సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశం లేదని తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం గానీ, నిందితుడు పారిపోయే అవకాశం గానీ లేదని కోర్టు వ్యాఖ్యానించింది. బెయిల్ మంజూరు చేయడం అనేది శిక్షించడం లేదా నిరోధించడం కాదని, అది నిందితుడి హక్కు అని గుర్తు చేసింది. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం, నిందితుడికి తన సహోద్యోగినితో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంపై ప్రశ్నించినందుకు ఆమెను శారీరకంగా హింసించాడని ఆరోపించారు. అంతేకాకుండా, తాను కొన్న కారు ఈఎంఐలను మృతురాలి కుటుంబం నుంచి చెల్లించాలని తరచూ ఒత్తిడి తెస్తూ, గృహహింసకు పాల్పడేవాడని కూడా వారు తెలిపారు. అయితే, మృతురాలు బతికున్నప్పుడు గానీ, ఆమె కుటుంబ సభ్యులు గానీ వరకట్న వేధింపులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని కోర్టు గమనించింది. ఈ అంశం, వరకట్న సంబంధిత వేధింపుల ఆరోపణల తక్షణతను, విశ్వసనీయతను ప్రాథమికంగా బలహీనపరుస్తోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, రూ.50,000 వ్యక్తిగత పూచీకత్తుతో పాటు, అంతే మొత్తానికి ఇద్దరు హామీదారులు సమర్పించాలన్న షరతుపై నిందితుడిని విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

# భారత్ సాధించింది మామూలు విజయం కాదు యుద్ధతంత్ర నిపుణుడు జాన్ స్పెన్సర్

**ఆపరేషన్ సింధూర్‌తో భారత సైనిక సిద్ధాంతంలో కీలక మార్పు**
**నిష్పాక్షిక విజయం అని పేర్కొన్న వెస్ట్ పాయింట్**
**రాజ్య ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ 'రెడ్ లైన్' గీసిందని కితాబు**
**యుద్ధతంత్ర నిపుణుడు జాన్ స్పెన్సర్**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14**

భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దేశ సైనిక సిద్ధాంతంలో ఒక నిర్ణయాత్మక మార్పును సూచిస్తోందని, కచ్చితమైన వైమానిక దాడులను వ్యూహాత్మక సంయమనంతో మేళవించిందని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆధునిక యుద్ధ తంత్రాలపై ప్రపంచంలోని అగ్రగామి నిపుణులలో ఒకరైన వెస్ట్ పాయింట్‌కు చెందిన జాన్ స్పెన్సర్, ఈ ఆపరేషన్‌ను 'నిష్పాక్షిక విజయం'గా అభివర్ణించారు. ఇది సాధారణ విజయం కాదు... భారీ విజయం అని పేర్కొన్నారు. దాని స్పష్టత, అమలు తీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ చర్య ద్వారా భారత్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే కాకుండా, పాకిస్థాన్ ప్రతిదాడులను సమర్థవంతంగా నిర్వీర్యం చేసి, తన రెసిస్టెన్స్ పవర్ ను పునర్నిర్వచించిందని ఆయన పేర్కొన్నారు. పూర్తిస్థాయి యుద్ధానికి దిగకుండానే, రాజ్య ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ తన దృఢ సంకల్పాన్ని తెలియజేస్తూ ఒక కొత్త 'రెడ్ లైన్' గీసిందని తెలిపారు.

జాన్ స్పెన్సర్ విశ్లేషణ

"కేవలం నాలుగు రోజుల నియంత్రిత సైనిక చర్యతో భారతదేశం భారీ విజయాన్ని సాధించింది. ఆపరేషన్ సిందూర్ తన వ్యూహాత్మక లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా, వాటిని అధిగమించింది. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడం, సైనిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం, నిరోధక శక్తిని పునరుద్ధరించడం మరియు నూతన జాతీయ భద్రతా సిద్ధాంతాన్ని ఆవిష్కరించడం వంటివి ఇందులో ఉన్నాయి. ఇది కేవలం ప్రతీకాత్మక శక్తి ప్రదర్శన కాదు. ఇది నిర్ణయాత్మక శక్తి, స్పష్టంగా వర్తింపజేయబడింది" అని జాన్ స్పెన్సర్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

భారత వ్యూహాత్మక పరివర్తన

ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఈ దాడికి లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత వహించింది. గత సంఘటనలకు భిన్నంగా, న్యూఢిల్లీ దౌత్యపరమైన హెచ్చరికలు జారీ చేయడం లేదా బహుపాక్షిక ఖండనలను కోరడం వంటివి చేయలేదు. బదులుగా, యుద్ధ విమానాలను ప్రయోగించిందని స్పెన్సర్ తన పోస్ట్‌లో తెలిపారు. మే 7న ప్రారంభమైన నాలుగు రోజుల పాటు అత్యంత సమన్వయంతో, భారత్ తొమ్మిది లోతైన చొచ్చుకెళ్లే దాడులను నిర్వహించింది. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ల సమూహాన్ని నిర్వీర్యం చేసి, ఆరు సైనిక వైమానిక స్థావరాలు మరియు యూఏవీ కమాండ్ హబ్‌లను లక్ష్యంగా చేసుకుంది. దీనికి సమాంతరంగా, భారత సాయుధ దళాలు తమ గగనతలాన్ని రక్షించుకునే సామర్థ్యాన్ని, స్వదేశీ ఆయుధ వ్యవస్థలను మోహరించే తీరును, ఎలక్ట్రానిక్ మరియు సైబర్ యుద్ధంతో సహా బహుళ క్షేత్ర సామర్థ్యాలను ప్రదర్శించాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ చోటుచేసుకుంది. భారత సైనిక అధికారుల మాటల్లో చెప్పాలంటే, ఇది 'వ్యూహాత్మక విరామం' కార్యాచరణ విరమణ మాత్రమే. ఈ పరిమితమైన, శక్తివంతమైన వైఖరినే స్పెన్సర్ ప్రముఖంగా ప్రస్తావించారు.

సాధించిన వ్యూహాత్మక లక్ష్యాలు

స్పెన్సర్ ప్రకారం, ఆపరేషన్ సింధూర్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి లేదా ప్రతీకారం తీర్చుకోవడానికి జరిగిన యుద్ధం కాదు, స్పష్టమైన లక్ష్యాలతో కూడిన పరిమిత ప్రచారం, మరియు అవన్నీ నెరవేరాయి

కొత్త రెడ్ లైన్: పాకిస్థాన్ భూభాగం నుంచి జరిగే ఉగ్రవాద దాడులను యుద్ధ చర్యలుగా పరిగణిస్తామని, భవిష్యత్ ప్రతిస్పందనలకు ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తామని భారత్ స్థాపించింది. ప్రధాని మోదీ చెప్పినట్లుగా, "ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవు. నీరు, రక్తం కలిసి ప్రవహించవు." అనే సందేశాన్ని భారత్ చర్యల ద్వారా బలపరిచింది.

సైనిక ఆధిపత్యంఉగ్రవాద మరియు సైనిక లక్ష్యాలపై ఇష్టానుసారం దాడి చేయగల భారత సామర్థ్యం, పాకిస్థాన్ ప్రతిదాడులను నిర్వీర్యం చేయడం, ఇరు దేశాల సామర్థ్యాల మధ్య ఉన్న స్పష్టమైన అసమానతను నొక్కి చెప్పింది.

ఉద్రిక్తతను పెంచి, పూర్తిస్థాయి యుద్ధానికి కొద్ది దూరంలో ఆపడం ద్వారా, సంఘర్షణ వేగం మరియు పరిధిపై తన నియంత్రణను భారత్ సూచించింది. ఆపరేషన్ సింధూర్‌తో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగంగా ప్రకటించినట్లుగా, "భారత్ ఎలాంటి అణ్వస్త్ర బెదిరింపులను సహించదు. అణ్వస్త్ర బెదిరింపుల ముసుగులో అభివృద్ధి చెందుతున్న ఉగ్రవాద స్థావరాలపై భారత్ కచ్చితంగా, నిర్ణయాత్మకంగా దాడి చేస్తుంది" అనే నూతన జాతీయ భద్రతా సిద్ధాంతాన్ని భారత్ ఆవిష్కరించిందిఅని స్పెన్సర్ వివరించారు.

# చెరువుల్లో మట్టి పొలాలకు ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు!




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 14

ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. చెరువులు, జలాశయాల నుంచి పూడిక మట్టిని తరలించుకునేందుకు అవకాశం ఇచ్చింది. సొంత అవసరాలకు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వనరులు మరమ్మత్తులకు సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. చెరువులతో పాటు కాలువల్లో మట్టి, పూడిక తీయాలని నిర్ణయించింది. అయితే ఆ మట్టిని రైతులు తమ సొంత పొలాలకు తరలించేందుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రైతులు సొంత ఖర్చుతో కూడిక తీసుకుని ఆ మట్టిని వినియోగించుకోవచ్చు. దీనికి సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి అనుమతులు తీసుకోవాలి. చెరువులు, జల వనరుల గట్లపై ఈ పూడిక తీసిన మట్టిని నిల్వ చేయకూడదు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మట్టి అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయి..!

**శుభాకాంక్షలు తెలియజేసి సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి**





**హైదరాబాద్, నివాస్ న్యూస్, మే 14:**

భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీ రాజభవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. దేశ చరిత్రలో దళిత వర్గానికి చెందిన రెండో ప్రధాన న్యాయమూర్తిగా గవాయి ఎంపిక కావడం గర్వకారణమని న్యాయవాద వర్గాలు అభిప్రాయపడ్డాయి. 2007లో పదవీ విరమణ చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణ తరువాత ఈ పదవిని అధిరోహించిన రెండో దళిత న్యాయమూర్తిగా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ పిట్టా శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ, "జస్టిస్ గవాయి వివిధ విభాగాల్లోని కేసుల్లో, ముఖ్యంగా సివిల్, క్రిమినల్, సర్వీస్, రాజ్యాంగ అంశాలపై అత్యంత విశ్లేషణాత్మకమైన, న్యాయబద్ధమైన తీర్పులు ఇచ్చారు. రాష్ట్రాల మధ్య తలెత్తే సమస్యల్లోనూ తన నిర్ణయాలతో న్యాయవ్యవస్థకు ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరిచారు" అని కొనియాడారు.

ఇక, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలు ముఖ్యమైన భూమి సంబంధిత కేసులపై జస్టిస్ గవాయి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన వేల ఎకరాల భూములను తెలంగాణలో విలీనం చేయాలన్న అంశంపై సుప్రీంకోర్టు స్వయంగా (సుమోటో) కేసు నమోదు చేసి విచారణ జరపాలని కోరారు.

అదే విధంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం సంపాదించిన ములుగు జిల్లా రామప్ప దేవాలయాన్ని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

దేశ న్యాయవ్యవస్థలో కొత్త ఆశలను నింపే నాయకుడిగా జస్టిస్ గవాయి ముందుకు సాగాలని, అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా ఆయన పాలన సాగాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.


# ఏపీలో ఇక పశువులకు గోధార్ కార్డులు!




**అమరావతి నివాస్ న్యూస్ మే 14**

ఏపీలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన టెక్ ఏఐ కాంక్లేవ్లో స్టార్టప్ కంపెనీలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మనుషులకు ఆధార్ తరహాలో పశువులకు గోధార్ కార్డులకు తీసుకురావాలనే అంశంపై చర్చలు జరిపారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా తిరుపతి జిల్లాలోని పశువులకు గోధార్ అనుసంధానం చేయాలన్నారు అలాగే, కోళ్లకు వచ్చే వ్యాధుల గుర్తింపు, ఆరోగ్య విషయాలపై ప్రత్యేక యాప్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# 16 గంటలు ఓ మహిళ నరకయాతన?



**తూ" గోదావరి జిల్లా నివాస్ న్యూస్ మే 14**

రాత్రంతా చీకటి అంధకారం, ఉదయం మండే ఎండ విష కీటకాలు తిరిగే తుప్పల్లో ఓమహిళ 16 గంటలకు పైగా ఆ చేతన స్థితిలో గడిపింది ఆ మార్గంలో వెళ్లేవారు కొందరు చూడడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్పుగోదావరి జిల్లా అల్లవంర మండలంలోని ఓ మహిళపై హత్యాయత్నా నికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో అల్లవరం సడక్ రోడ్డు సత్తెమ్మతల్లి గుడి సమీపంలో తుప్పల్లో ఓ మహిళ అపస్మారక స్థితిలో తలపై గాయంతో పడి ఉండటం స్థానికులు గమనించారు. 112 నంబరుకు సమాచా రం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మండలం లోని ఓ గ్రామానికి చెందిన మహిళగా(30)గా గుర్తించారు. గోసంగివారి పేటకు చెందిన ఓ వ్యక్తి సోమవారం రాత్రి తనను తీసుకువెళ్లి దాడి చేసినట్లు ఆసుపత్రిలో స్పృహలోకి వచ్చిన తర్వాత చెప్పినట్లు సమాచారం. అత్యాచారం జరిగిందా? అనే విషయం వైద్య పరీక్షల్లో తేలనున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# అమెరికాలో నల్గొండ విద్యార్థిని మృతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 14 నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పందెనపల్లికి చెందిన కొండి వెంకట్ రెడ్డి, శోభారాణి దంపతులకు కుమార్తె ప్రియాంక(26) అమెరికాలో అనారోగ్యంతో మృతి అమెరికాలోని అలబామా యూనివర్సిటీలో ఎమ్మెస్సీలో చేరి.. పీజీ పూర్తి చేసి, పార్ట్ టైం వర్క్ చేస్తున్న ప్రియాంక దంత సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లగా.. పరీక్షించి ఆమెకు బ్లడ్ ఇన్ఫెక్షన్ ఉందని తెలిపిన వైద్యులు అయితే స్నానం చేసేందుకు వెళ్లిన ప్రియాంక బాత్రూంలో పడిపోయి ఉండటాన్ని గమనించి స్నేహితులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న ప్రియాంకను పరిశీలించి ఆమె బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించిన వైద్యులు.

# లో వోల్టేజి సమస్యను పరిష్కరించండి. సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవల పూడి రాము



వినుకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** వినుకొండ :- పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రజలు గత కొన్ని నెలలుగా నువ్వు వోల్టేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవల పూడి రాము అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఒకటి ,రెండు, మూడు , నాలుగు లైన్లకు సంబంధించి అచ్చట నివసించుచున్న ప్రజలకు కరెంటు సప్లై చాలా తక్కువగా వస్తున్న కారణంగా టీవీలు ఏసీలు, ఫ్రిజ్లు ఒక్కసారిగా షార్టేజ్ లకు గురి అయ్యి చెడిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యముగా సాయంత్రం 8 గంటల నుండి లో ఓల్టేజీతో ఫ్యానులు కూడా సరిగా తిరగక, ఇళ్లలో ఊపిరాడక పసిపిల్లలు, వృద్ధులు, ఇళ్లలో మహిళలు అల్లాడిపోతున్నారు. లో వోల్టేజ్ పుణ్యమా అని ఏసీలు పనిచేయుటలేదు, దోమలు కుట్టి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కావున ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్ మార్చుట లేదా ఎక్కువ పవర్ కలిగిన ట్రాన్స్ఫార్మర్ వెయ్యాలని ,త్రీఫేస్ కరెంటు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే హనుమాన్ నగర్ ప్రజల సమస్యని పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను లను కోరారు. సమస్య పరిష్కారము చేయని యెడల కరెంట్ ఆఫీస్ వద్దకు ఇచ్చటి ప్రజలందరూ వచ్చి అధికారుల దృష్టికి వచ్చేలా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. మారుతి వరప్రసాద్, పవన్ కుమార్, బూదాల నాగయ్య, షేక్ మస్తాన్వలి ,షేక్ నాగూర్ ,ఎం.సుబ్బారావు. పి బ్రహ్మం, హనుమాన్ నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్**

మే 14 మహానాడు నిర్వహణపై లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో భేటీ. ఒకే పదవిలో 3 సార్లు కంటే ఎక్కువ ఉండరాదని లోకేష్ ప్రతిపాదన. లోకేష్ ప్రతిపాదనకు టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయం. ఆరేళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులను మార్చాలని నిర్ణయం. మూడు సార్లు చేసిన మండల అధ్యక్షులకు పైస్థాయి పదవి ఇవ్వాలని నిర్ణయం. నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పన నిర్ణయం. మే 27, 28, 29 తేదీల్లో 3 రోజులు కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయం. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి 27న నామినేషన్ దాఖలు చేయనున్న చంద్రబాబు.



# కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలి తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క

## రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం

## అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం







ములుగు నివాస్ న్యూస్ మే 14

కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కఅన్నారు. వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర / పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం లిరామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్ / సౌండ్ షో ప్రదర్శించారు అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని , అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వం తో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి మనలను డయాస్ మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొడరుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# మూడు రోజులపాటు ఘనంగా తెలుగుదేశం పార్టీ మహానాడు: చీఫ్ విప్ జీవీ

### మహానాడు నిర్వహణపై లోకేష్ నేతృత్వంలో మంత్రులు, నేతల సమావేశం


### సమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పల్లా శ్రీనివాసరావు, మంత్రులు





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలోనే కనీవినీ ఎరగని రీతిలో ఈసారి మహానాడు ఉండబోతోందని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కీలకమైన సమయంలో అనేక సవాళ్లకు ఎదురొడ్డి తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భానికి గుర్తుగా కడప వేదికగా 3 రోజుల పాటు నిర్వ హించబోతున్న మహానాడు పార్టీ అధినాయకత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారా యన. బుధవారం ఈ మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రులు, సీనియర్ నాయకుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, డీబీవీ స్వామి, రామానాయుడు, ఫరూక్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ కడపలో మహానాడు నిర్వహణపైనే ఈ సమావేశంలోనే ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. మే 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, 29న బహిరంగ సభ నిర్వహణకు అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. తొలిరోజు టీడీపీ విధివిధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై , రెండో రోజు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తీర్మానాలపై చర్చ, మూడో రోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. మూడు రోజుల కార్యక్రమం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలోనే నిర్ణయించామన్నారు. తుది ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమావేశంలో తీర్మానించారు.

# మురమళ్ళలోవీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ పై అవగాహన.






అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధిమే 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాడేపల్లి - గుంటూరు ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు సంయుక్తంగా మే నెల 12-నుండి జూన్ 30 వరకు వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన చేయుట కొరకు కళాజాత బృందంతో ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ సూపర్వైజర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం మురమళ్ళ లో ఈరోజు కళాజాత బృందం ద్వారా జరిగే వీధి నాటక కార్యక్రమాన్ని మురమళ్ళ సంతమార్కెట్ నందు ఈ కళాజాత వీధి నాటక ద్వారా హెచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది , ఎలా వ్యాప్తి చెందదు ,హెచ్ఐవి /ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో వారితో కలిసి ఎలా జీవించాలి,హెచ్ఐవి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధించి,సుఖ వ్యాధులు చికిత్స గురించి, కండోము యొక్క ఉపయోగం గురించి,హెచ్ఐవి/ఎయిడ్స్ ఉన్నయెడల ఏఆర్ టి మందులు ఎలా వాడాలి అనే దానిపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం ఈ కళాజాత ప్రోగ్రాం ని ప్రారంభించడం జరిగింది..ఈ కళాజాత ప్రోగ్రాం ఎక్కువ ప్రజలు ఉన్నటువంటి ప్రదేశాలలో మార్కెట్ ఏరియాలో,రవాణా సౌకర్యము రద్దీగున్న ప్రదేశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ప్రభావితం ఉన్నటువంటి గ్రామాలలో ఈ వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబి అధికారి డాక్టర్.భరతలక్ష్మి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ,నివారణ విభాగం కొత్తపేట ఐసిటిసి కౌన్సిలర్ మెల్లం దుర్గాప్రసాద్,జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది, ఏఎన్ఎం కె.వెంకటరమణి, కె.సత్యనారాయణ,సిహెచ్. శాంతి,జి.అమల,పి.రామలక్ష్మి, దొరబాబు, కె.శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవాడ, విశాఖ మెట్రోలకు లైన్ క్లియర్


### రుణాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన విదేశీ బ్యాంకులు

### బ్యాంకుల ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ సమావేశం

### విశాఖ మెట్రోకు రూ.6,100 కోట్లు

### విజయవాడ మెట్రోకు రూ.5,900 కోట్లు

### రుణాలు సమీకరించాలని నిర్ణయం




అమరావతి,నివాస్ న్యూస్ ప్రతినిధి, విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. బుధవారం పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేఎఫ్?డబ్ల్యూ, ఏఎఫ్?డీ, ఏడీబీ, ఎన్?డీబీచ, ఏఐఐబీ, జైకా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు. విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్లను ఆయా బ్యాంకుల ప్రతినిధులు పరిశీలించారు.

తక్కువ వడ్డీకి ఇచ్చే వారితో సంప్రదింపులు

విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులకు అయ్యే వ్యయంలో రూ.12వేల కోట్లు రుణం అవసరం అవుతుందని అంచనా వేస్తున్నారు. విశాఖ మెట్రోకు రూ.6100 కోట్లు, విజయవాడ మెట్రోకు రూ.5900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు. తక్కువ వడ్డీకి రుణాల ఇచ్చా బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్?ఎండీ సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలో ఆయా బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోకూడా చర్చిస్తాయి. రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టులను వేగంగా ముందుకు వెళ్లేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రయత్నాలు చేస్తోంది.

విశాఖ మెట్రోకు సంబంధించి..

విశాఖ మెట్రోకు సంబంధించి గత నెల ఆరో తేదీన ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రీ బిడ్? నిర్వహించింది. ఈ సమావేశానికి హాజరైన మొత్తం 28 దేశీయ, విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే మూడేళ్లలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా వేగంగా అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియ ఖరారు కాగానే ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్ని కేంద్రం నుంచి తీసుకు రావాలని భావిస్తోంది.

విజయవాడ మెట్రోకు..

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలోమీటర్లు మేర మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ఇది పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఉంటుంది. గత మార్చిలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్?లాల్?ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు 100శాతం నిధులు అందించాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలోనూ కేంద్రం ఇచ్చిన నిధులతో కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) తయారు చేస్తున్నారు. సిస్ట్ర ఎంవీఏ సంస్థ సంస్థతో విశాఖలో రూ.84.47 లక్షలతో, విజయవాడలో రూ.81.68 లక్షలతో ప్లాన్ రూపొందిస్తున్నారు. మూడేళ్లలో మెట్రో ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది.

# పిఓకువినతి పత్రం అందజేత

నివాస్ న్యూస్ ప్రతినిధి జీవో నెంబర్ 3 పై సుప్రీం కోర్ట్ ఆదివాసుల తరఫున రివ్యూ పిటిషన్ వేయాలని అనుమతులు ఇచ్చిన ప్రభుత్వ అధికారులు ట్రైబల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఏ స్ పి ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించారు డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించాలని అదేవిధంగా ఆదివాసి జీవోలకు కట్టుబడి ఏజెన్సీ జీవోల పై పట్టింపుగా పని చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ జిల్లాలో కొందరు ప్రభుత్వ అధికారులు ఆదివాసీలను ఆదివాసి చట్టాలను గౌరవం లేని విధంగా చిన్న చూపుగా చూస్తున్నారని ఏజెన్సీ మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు జీవో నెంబర్ 3ని కొట్టివేయబడిందని ఆదివాసి యువత యువతి నిరుద్యోగులను పక్క దోవ పట్టిస్తూ జీవో నెంబర్ 3 ప్రకారం ఆదివాసి నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను దక్కకుండా తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ జిల్లాల ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ నుండి 4 దపాలుగా నోటిఫికేషన్ విడుదలైన కనీసం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులకు 50 శాతం ఆదివాసుల రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన పాపాన లేదని వాపోయారు వాస్తవానికి అయితే జీవో నెంబర్ 3 పూర్తిస్థాయిలో కొట్టివేయబడలేదని



సుప్రీంకోర్టులో కొనసాగుతున్నదని కనుక ఏజెన్సీ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వాధికారులు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివాసుల తరపున రివ్యూ పిటిషన్ వెయ్యాలని కోరారు ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ఆదివాసుల జి వోలనుకాపాడాలని కోరారు ఏజెన్సీ వాసులైన ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్థులు జీవో నెంబర్ త్రీ ని కాపాడడం కొరకు ఇప్పటికైనా ఉద్యమానికి కదలాలని జీవో నెంబర్ 3 ప్రకారం ఏజెన్సీలో స్థానిక ఆదివాసి నిరుద్యోగుల తోనే ఉద్యోగాలు దక్కించుకునేలా పోరాడుదాం అన్నారు కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కారం గోపాల్ కోరం మురళి సర్వేశ్వరరావు వాగే వెంకటేష్ సమ్మయ్య సుభద్ర పాల్గొన్నారు

# పెద్దిరెడ్డి పై విచారణకు పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి చిత్తూరు జిల్లాలో అటవీ భూములపై జరుగుతున్న ఆక్రమణల వ్యవహారం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై ఆస్తి ఆక్రమణ ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ఈ అభియోగాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఎంతో గంభీరంగా స్పందించారు. ఈ ఆక్రమణల వ్యవహారంలో బాధ్యులైన వారిపై కేవలం శాఖాపరమైన చర్యలు మాత్రమే కాదు, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన విధంగా తగిన శిక్ష విధించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.


అధికారుల నిర్లక్ష్యం.. చర్యలు తప్పవు!

ఈ నివేదికను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాత పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అటవీ భూముల పరిరక్షణ బాధ్యత ఉన్న అధికారులు ఈ ఆక్రమణలను నిరోధించడంలో విఫలమైన కారణంగా వారిపై శాఖాపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని పవన్ ఆదేశించారు. ఇక ముందు ఎటువంటి అలసత్వం సహించదని, ప్రజాధనాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకునే వారికి పాలకుల మద్దతు లభించదని పవన్ ధీటుగా స్పష్టం చేశారు.

# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు గోమతి నగర్ కు చెందిన బట్టేపాటి శ్రీనివాసులు రెడ్డి - శ్రీలత దంపతుల కుమారుడు హశ్వంత్ రెడ్డి వివాహం నెల్లూరులోని పావని గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముసునూరు కు చెందిన పోతిపోక పుల్లయ్య - జయమ్మ దంపతుల కుమారుడు రమేష్ వివాహం బోగోలు మండలం కొండ బిట్రగుంటలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను



ఆశీర్వదించారు. జువ్వలదిన్నెకు చెందిన బెల్లంకొండ శీనయ్య - శ్రీదేవి దంపతుల కుమారుడు వంశీ వివాహం కొండ బిట్రగుంటలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బెజ్జోర ఆలయంలో ఇటలీ సైనికుల బ్యాడ్జీలు లు లభ్యం.

బాల్కొండ నివాస్ న్యూస్ ప్రతినిధినిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజిక వర్గం లోని భీంగల్ మండలం లోని బెజ్జోర గ్రామంలోని బుజ్జ మహాదేవి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త వేముగంటి (జంగం) రాజేశ్వర్ ఆహ్వానం మేరకు బుధవారం ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్,ప్రముఖ చరిత్రకారులు,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు సందర్శించారు. బెజ్జోర గ్రామంలోని బుజ్జమహాదేవి ఆలయం సందర్శనానంతరం గుడిలో ఒక మూలన పెట్టి ఉన్న బ్యాడ్జీలను కనుగొన్నాడు. వాటి ఛాయా చిత్రాల్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం రాష్ట్ర కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ కు లభించిన చిత్రాలను పంపడంతో వాటి గురించి సమాచారాన్ని వెతికితీసి అట్టి బ్యాడ్జీలు ఇటాలియన్ దేశపు సైన్యం లోని కెప్టెన్ల బ్యాడ్జీలని, అందులో ఇటాలియన్ కొలోనియల్ హెల్మెట్ (ఆర్డినరీ రెజిమెంట్ పీక్ హెల్మెట్) కాగా రెండవది (ఇటాలి ఇటాలియన్ ఆర్మీ కావల్రీ క్యాప్ బ్యాడ్జ్) గా గుర్తించ నైనదని తెలండంతో ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్,బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ బ్యాడ్జ్ లను అప్పటి సైనికులు ధరించే వారని అన్నారు. ఈ బ్యాడ్జీలు ఈ గుడిలోకి ఎలా వచ్చాయో తెలియ రావడం లేదు. కానీ గుడిలో భద్రపరచడం వల్లనే వీటి గురించి తెలుసుకునే అవకాశం లభించింది.ఈ బ్యాడ్జు (పతాకాలు) లను తెలంగాణ వారసత్వ శాఖవారు మ్యూజియంలో భద్రపరచాలని ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్, బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మరియు స్థానికులు కోరుతున్నారు.

అల్ల కొండలో కూడా పూర్వ కట్టడాలు లభ్యం

నిజామాబాద్ జిల్లా బాల్కొండ లోఅల్లకొండ ఖిల్లాలో పూర్వపు కట్టడాల ఆచూకి లభించినట్లు తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్,ప్రముఖ చరిత్రకారులు,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి మండాజి అంజయ్య తెలియజేసారు.ఈ ఏడాది వేసవి కాల0 కావడంతో ముళ్ళ పొదలు ఎడిపోవడ0తో పూర్వపు కట్టడాలైన రాతి కడ్డటం తో నిర్మించిన పురాతన భవిని గుర్తించినట్లు ఈ భవి ఖిల్లా లోని అత్త కోడళ్ల భవికి మధ్యలో రెండు మహా వృక్షల మధ్య ఉందని వారూ వివరించారు. అలాగే బాల్కొండ ఎత్తయినా కొండల పై “ భూరుజులు “ మరమ్మతులు లేక కూలి పోతున్నాయని రాష్ట్ర పూరావాస్తు శాఖ పట్టించు కోవడం లేదని వారూ ఆవేదన వ్యక్తం చేసారు.

పురాతన విగ్రహాలు లభ్యం

ఫిబ్రవరి నెలలో ఖిల్లా పెద్ద చెరువు వెళ్లే దారిలో ఖిల్లా సరి హద్దు వద్ద పురాతన గణేష్, నాగు పాముల అల్లికల విగ్రహా0 తో పాటు రాతి శిల పై చెక్కిన విగ్రహాలు గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లి పోయారు. ఈ విషయం తెలుసు కున్న స్థానిక గ్రామ కమిటీ వారు స్థానిక పోలీసు వారు కూడా వెళ్లి చూసారు.కానీ



ఆ తర్వాత మరో రోజున ఇదివరకే కనపడిన విగ్రహాలు కనపడ కుండా పోయాయి.పైగ బాల్కొండ ఏ.బి నగర్ ఈత వనం దారిలో చెరువు కాలువ ఒడ్డున, ఎల్లమ్మ చౌక వద్ద ఒక పెద్ద శిలా పై పెద్ద రాతి పై ఏనుగు, ఓ అమ్మ వారి ప్రతి రూపం తో పాటు మరో రెండు రూపాలు చెక్క బడి ఉన్నయి. ఇది ఇలా ఉండగా బాల్కొండ లో ఎవరైనా గృహ నిర్మాణం కోసం పునాది తీస్తూ ఉండగా విగ్రహాలు లభ్యం కావడంతో చట్టానికి భయపడి గుట్ట చప్పుడు కాకుండా అర్ధరాత్రి వేళలో ఖిల్లా వద్ద మరియు బాల్కొండ ఏ.బి నగర్ ఈత వనం దారిలో వదిలేసి పోయి ఉండవచ్చు అని తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్, ప్రముఖ చరిత్రకారులు, అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి మండాజి అంజయ్య అభిప్రాయ పడ్డారు.ఒక ఆలయం లేదా చనిపోయిన వ్యక్తి సమాధి పైన గృహ నిర్మాణం చేయరాదని ఇలా చేస్తే ఇంట్లో వారందరికీ అరిష్టం సంభ విస్తుందని ఈ విషయాన్ని గ్రహించి నిర్మాణాలు చేస్తున్న ఇంటి యజమాని వెంటనే ఇంటి పనులు ఆపి వేసి జరిగిన విషయాన్ని పరిజ్ఞానం ఉన్న ప0డితుల్ని సంపాదించాలని అలాగే విగ్రహాలు లభ్యం విషయాన్ని గ్రామ పంచాయతీ లేదా రెవెన్యూ వారికి సమాచారం ఇస్తే బాగుంటుందని వారు విజ్ఞప్తి చేశారు.లభ్య మైన విగ్రహాలు ఎక్కడ వదిలేశారో వెలికి తీయాలని వారూ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నాటి తరం నుండి నేటి తరం వరకు ప్రజలలో మమేకమై ప్రయాణిస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు

కొత్తపేట: నివాస్ న్యూస్ ప్రతినిధి.కొత్తపేట నియోజవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ పేద ప్రజలకు సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతున్న ప్రజానేత కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావుకి జన్మదిన శు భాకాంక్షలు ఎమ్మెల్యేగా ఏడాది తిరగకుండానే నియోజకవర్గంలో సుమారు 40 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టి నియోజవర్గ ప్రజల మన్ననలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు పొందుతున్నారు.పేద ప్రజల వైద్య సహాయం నిమిత్తం రెండు కోట్ల రూపాయల 250 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించి పేద ప్రజల హృదయాలలో ఆపద్బాంధవుడుల బండారు సత్యానందరావు నిలిచారు.కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కొత్తపేట నియోజకవర్గం పరిధిలో ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహకారాలు బండారు అందజేస్తున్నారు. అదేవిధంగా వానపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తీసుకుని వచ్చి పళ్ళమాంబిక దేవస్థానంకి గ్రామాభివృద్ధికి 8 కోట్ల రూపాయలు నిధులు బండారు మంజూరు చేయించారు. నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర ( శనీశ్వర)స్వామివారి దేవాలయం ఆత్రేయపురం మండలం పరిధిలోని ర్యాలీ గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవస్వామివారి దేవాలయాల అభివృద్ధికి కంకణ బద్ధుడై బండారు పనిచేస్తున్నారు.నాటి నందమూరి తారక రామారావు తో మొదలైన ప్రజాజీవితం తదుపరి చంద్రబాబు నాయుడుతోనూ నేటి యువతరం నారా లోకేష్ తోనూ పవన్ కళ్యాణ్ తో భారతీయ జనతా పార్టీతో



జతకట్టిన ఎన్డియే కూటమి ప్రభుత్వంతోనూ ప్రయాణిస్తూ అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ వస్తున్న బండారుకు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ అండదండలు అందిస్తూనే ఉన్నారు.నిత్యం ప్రజాభివృద్ధికి పాటుపడుతున్న బండారు సత్యానందరావుకి కొత్తపేట నియోజకవర్గ ప్రజలతోపాటు టీడిపి సీనియర్ బీసీ నాయకులు గుబ్బల మూర్తి ప్రత్యేకంగా అభివృద్ధిని వివరిస్తూ ఆయనకు విసెస్ తెలిపారు బండారు అభిమాను లు టీడీపీ శ్రేణులు ఎన్డీయే కూటమి నాయకులు వాట్సాప్ స్టేటస్ ఫేస్ బుక్ సోషల్ మీడియాలో అభిమానం సాటుకుంటూ శాసనసభ్యులు సత్యానందరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు.. తెలియజేశారు

# ఆక్రమణ దుకాణాలు తొలగింపు

రామభద్రపురం: నివాస్ న్యూస్ ప్రతినిధి మండల కేంద్రంలో బైపాస్ జంక్షన్ నుంచి 3 రోడ్లు కూడలి వరకు దశాబ్దాలుగా ప్రజలు, ప్రయాణీకులు పడ్డ ట్రాఫిక్ కష్టాలకు నేటితో తెరపడినట్లు అయ్యింది. ఇటీవల ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు బుదవారం ఉదయమే తహశీల్దార్ సులోచనారాణి, రెవెన్యూ సిబ్బంది జెసిబి, టిప్పర్‌లు తీసుకొని వచ్చి ఆక్రమణ చేసి నిర్మించిన దుకాణాలను తొలగించారు. దీంతో మిగతా వారు కూడా ఆక్రమణకు గురైన స్థలాన్ని ఖాళీ చేసేందుకు ముందుకు వచ్చి సహకరించారు. రోడ్డుకు రెండు వైపులా 50 అడుగుల స్థలాన్ని ఖాళీ చేయించడం విశేషం. దీనివల్ల రోడ్డు సువిశాలంగా సిద్ధం కానుంది. ఇక



ట్రాఫిక్ కష్టాలకు విముక్తి లభించిందని ఆనంద పడుతున్నారు. ఎస్ఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా శాంతిభద్రతలు పటిష్టం చేసారు. ఆర్ అండ్‌బి అధికారులు సమన్వయంతో తొలగింపు చర్యలు పర్యవేక్షించారు. మొత్తం మీద ఆక్రమణల తొలగింపు ప్రశాంతంగా కొనసాగుతుంది.

# లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన

చిత్తూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి, ఒకే పాఠశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ లో నమోదు కావడం గర్వకారణమని కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ వద్ద బంగారుపాళ్యం మండలం, మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సాధించడంతో వారిని కలెక్టర్ అభినందించారు. లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకున్న విద్యార్థులు, గణిత ఉపాధ్యాయుడు హెచ్.అరుణ శివప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. విద్యార్థులు సాధించిన ప్రతిభ, రికార్డులను కలెక్టర్ అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న ఏ.లహరి విలువలను మొదటి 1000 దశాంశాలను నాలుగు నిమిషాల 55 సెకండ్లలోనూ, పదవ తరగతి చదువుతున్న కె.పునీత్ సాయి 1000 నుండి 2000వరకు ఏడు నిమిషాల 30 ఒక్క సెకండ్లలోనూ, 2001వ దశాంశము నుండి మూడువేల దశాంశాల వరకు 8 నిమిషాల 11 సెకండ్ లోనూ ,రేవతి 3000వ దశాంశము నుండి 3600 దశాంశాల వరకు ఎనిమిది నిమిషాలలో చెప్పారు. వీరి ప్రతిభను గుర్తించి లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి పేరు నమోదు అయినది.


# ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!




తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది.

# టాప్ స్టార్లు చేయలేనిది విజయ్ చేస్తున్నాడు

ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఈ మధ్య అది మరీ ఎక్కువైపోయింది. 2023లో హాయ్ నాన్న సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమైన శౌర్యువ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ ను తన అకౌంట్ లో వేసుకున్నాడు. హాయ్ నాన్న లాంటి కత్తిమీద సాము కథను అతను డెలివర్ చేసిన విధానం అందరినీ మెప్పించింది. దీంతో హాయ్ నాన్న తర్వాత శౌర్యువ్ ఎవరితో సినిమా చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగిపోయింది. కానీ ఆ సినిమా రిలీజై ఏడాది దాటినా ఇప్పటికీ శౌర్యువ్ తన నెక్ట్స్ మూవీని అనౌన్స్ చేసింది లేదు. మధ్యలో ఎన్టీఆర్ తో సినిమా చేస్తాడని అన్నారు కానీ అది పట్టాలెక్కలేదు. ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను రెడీ చేసుకున్నాడు. ఆ యాక్షన్ మూవీని ఎన్టీఆర్ తో పట్టాలెక్కించడానికి శౌర్యువ్ ఎన్నో రకాలుగా ప్రయత్నించాడు



కానీ తారక్ షెడ్యూల్ పలు సినిమాలతో లాక్ అయిపోవడంతో ఈ టాలెంటెడ్ డైరెక్టర్ అదే కథతో మరో హీరోని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు టాలీవుడ్ టాలెంటెడ్ హీరో, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి తో కింగ్‌డమ్ సినిమా చేస్తున్న విజయ్, ఆ తర్వాత రవికిరణ్ కోలా తో ఓ సినిమా, రాహుల్ సాంకృత్యాన్ తో ఓ సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండింటి తర్వాత విజయ్ చేయబోయే సినిమా శౌర్యువ్ తోనే అని సమాచారం. దీని గురించి ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేదు కానీ ఇప్పటికే శౌర్యువ్– విజయ్ మధ్య డిస్కషన్స్ ఆఖరి దశకు చేరుకున్నాయంటున్నారు. అయితే గతంలో గౌతమ్ తిన్ననూరి, రామ్ చరణ్ తో సినిమా చేయాలనే ఆలోచనతో అతనికి ఓ కథ చెప్పగా, అది అనౌన్స్‌మెంట్ వరకు వచ్చి ఆగిపోయింది. అదే కథను గౌతమ్ ఇప్పుడు విజయ్ తో కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కిస్తుండగా, ఇప్పుడు ఎన్టీఆర్ తో చేద్దామని శౌర్యువ్ రాసుకున్న కథను కూడా విజయే ఒప్పుకోవడం విశేషం.

# మహేష్-బన్నీల్లో ముందొచ్చేది ఎవరు?

ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29– ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29– ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న అడ్వెంచర్ థ్రిల్లర్ పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందనే అంచనాలున్నాయి. అటు ఐకాన్ స్టార్ 22 సెట్స్ కు వెళ్లకముందే భారీ అంచనాలు నెలకొంటున్నాయి. – రీ–రిలీజ్ బ్లాస్ట్: నార్త్ అమెరికాలో 'జవాన్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడీ రెండు సినిమాల్లో ఏది ముందు రిలీజ్ అవుతుంది? అన్నది ఆసక్తికరంగా. ఎస్ ఎన్ ఎంబీ 29 రిలీజ్ ఏడాదిని



రాజమౌళి ఇంకా ప్రకటించలేదు. ఎలా లేదన్నా ఏడాదిన్నర తర్వాతే ఆ సినిమా రిలీజ్ ఉండే అవకాశం ఉంది. ఇంకా అంతకు మించే సమయం తీసుకునే ఛాన్స్ ఉంది. బన్నీ చిత్రం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ సినిమా మహేష్ కి పోటీగా ఎలా అంటారా? అట్లీ నుంచి రిలీజ్ అయిన సినిమా లేవి ఇంత వరకూ డిలే కాలేదు. చెప్పిన సమయానికే రిలీజ్ అయ్యాయి. అట్లీ వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. అయితే అవన్నీ కమర్శియల్ చిత్రాలు కాబట్టి సాధ్యమైంది. కానీ బన్నీ సినిమా టెక్నికల్ అంశాలతోనూ ముడి పడి ఉంది. అలాంటప్పుడు సమయం కూడా ఎక్కువగానే పడుతుంది. ఇప్పుడెలా సాధ్యమంటే? అట్లీ ప్రారంభానికి ముందే ఓ ప్రణాళికతో రంగంలోకి దిగాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ నుంచే పోస్ట్ ప్రొడక్షన్ కి సంబంధించిన పనుల కోసం హాలీవుడ్ స్టూడియోలతో సంప్రదింపులు జరుపుతున్నాడు.

## నివాస్ న్యూస్ సినిమా

# సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!




అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. మృణాల్ ఠాకూర్ అలియాస్ సతీమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట.